# ఘనంగా భూపాలుడి జన్మదిన వేడుకలు

● సిరోలు కోఆర్డినేటర్ విష్ణు ఆధ్వర్యంలో దుప్పట్లు పండ్లు నిత్యవసరాల పంపిణీ





**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:** మహబూబాద్ జిల్లా సీరోల్ మండలంలోని కాంపల్లి, సీరోల్, రూప్ల నాయక్ తండా, చింతపల్లి, మన్నెగూడెం, రేకుల తండా ఇలా మరెన్నో గ్రామాలలో ఘనంగా కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా ఒక పండుగ వాతావరణంలా జరుపుకున్నారు పార్టీలకు అతీతంగా, కుల మత భేదాలు లేకుండా, చర్చిలో, దేవాల యాలలో, ప్రత్యేకమైన ప్రార్థన జరుపుకున్నారు.. , మండలంలోని ప్రాథమిక హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ , నిరుపేద కుటుంబాలకు, నిత్యవసర వస్తువులు, దుప్పట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్ మాట్లాడుతూ నేడు ఇలా మీ అందరి సమక్షంలో ఒక గొప్ప మహానుభావుడి జన్మదిన వేడుకలు నా ఆధ్వర్యంలో జరిగించడం నా యొక్క అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు అలాగే భవిష్యత్తులో ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడి వేడుకుంటూ ఆశీస్సులు ఎల్లప్పుడు వారిపై ఉండాలి అని కోరుకుంటున్నా అన్నారు మరి ముఖ్యంగా సీరోల్ మండలానికి ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి అన్ని మండలాల కంటే ఒక అడుగు ముందంజలో సేవా కార్యక్రమాలు చేసిన మనసున్న మారాజు భూపాల్ నాయక్ వారి రుణం సీరోలు ఎప్పటికి మర్చిపోదు అన్నారు భూపాల్ నాయక్ తో పాటు అతని యొక్క సహోదరుడు డాక్టర్ వివేక్ కూడా మరెన్నో కార్యక్రమాలకి నాంది పలికిన విషయము విధితమే సీరోలు మండలానికి విద్యార్థులకు పట్ల, రైతుల పట్ల, వరద బాధితులకు మరియు గ్రామదేవతలకు , పాఠశాలలకు,లక్షలాది రూపాయలు సహాయం చేసిన ఘనత వారికి దక్కుతుంది అన్నారు గౌరవనీయులు భూపాల్ నాయక్ కి మరియు డాక్టర్ వివేక్ కి సీరోల్ మండలం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు నిరుపేదలకు పండ్లు పంపిణీ, నిత్యవసరత వస్తువుల పంపిణీ, దుప్పట్ల పంపిణీ, ఘనంగా కేక్ కటింగ్ చేసే కార్యక్రమం సిరోల్ మండలంలో ఘనంగా జరుపుకున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్, రంగన్న బహుజన వాది రవి చిలుక ఎలా పాడు గ్రామా పెద్ద మనుషులు... గ్రామ మాజీ సర్పంచ్, భద్రయ్య, రాము, లింగరాజు, వెంకటేష్, ప్రసాద్ నాయక్ , పేరెంట్స్ కమిటీ చైర్మన్ దేవేందర్ నాయక్ కంపల్లి గ్రామ యువ దళపతి అనిల్ గౌడ్ సీరోల్ మండల అధ్యక్షుడు కొండా రాము , రాజు, నరేష్, ప్రసాద్, శ్రీ పాల్, లింగన్న, నరేష్, వీరేష్, రమేష్, పండు, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు

# పదవి రమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

● మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితదేవి



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:** మరిపెడ మండలంలోని గుండెపుడి ఊరి పక్క తండా పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు గంగాధర కృష్ణ మోహన్ రావు అభినందన ఆత్మీయ వీడ్కోలు సభ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనపర్ల రాజశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి అనితాదేవి మాట్లాడుతూ మోహన్ రావు మంచి సమయపాలన పాటించి నిబద్ధతతో పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందని అన్నారు.ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని అన్నారు.వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. పదవులను పొందిన మోహన్ రావు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దోమల లింగన్న జడ్పీహెచ్ఎస్ గుండెపుడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయులు గుగులోత్ నామ,నివేదిత,మాధవి, మురళి,సిఆర్పి హుస్సేన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు

● మరిపెడ కోఆర్డినేటర్లు ఎడెల్లి వెంకన్న వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో పేద ప్రజలకి ఆసుపత్రిలో రోగులకి మజ్జిగ పండ్లు పంపిణీ కార్యక్రమం



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో కిసాన్ పరివార్ అధినేత నానావర్ భూపాల్ నాయక్ పుట్టినరోజు వేడుకలు మరిపెడ ఇంచార్జ్ ఎడెల్లి వెంకన్న కారంపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ కోఆర్డినేటర్లు అభిమానులతో కలిసి చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది మరిపెడ మున్సిపాలిటీ తోపాటు మండలంలోని గ్రామగ్రామాన భూపాల్ నాయక్ అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.భూపాల్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్లు కారంపురి వెంకటేశ్వర్లు,ఏడేళ్ళి వెంకన్న ల ఆధ్వర్యంలో శ్రీరామాలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు,పేదలకు పండ్లు,మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అండ కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ అని కొనియాడారు.ఆయన నేతృత్వంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహించామని గుర్తుచేశారు.రైతుల శ్రేయస్సే లక్ష్యంగా భూపాల్ నాయక్ కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ వేడుకలలో ప్రవీణ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గత సిసి రోడ్లు ప్రారంభం..

● డోర్నకల్ ఎమ్మెల్యేతోనే గ్రామ అభివృద్ధి

● పడమటి గూడెంలో సిసి రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం



**తొలి అక్షరం/నరసింహుల పేట 08 ఏప్రిల్:** మండలంలోని పడమటీ గూడెం గ్రామంలో డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం ఈజిఎస్ నిధులనుండి 10 లక్షల రూపాయల సిసి రోడ్ అభివృద్ధి పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో కొబ్బరికాయ కొట్టి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య మాట్లాడుతూ అన్ని రకాలుగా గ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాంలో అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. ప్రజల ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని త్వరలోనే మరిన్ని నిధులు తీసుకొచ్చే గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చి తీర్చుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ ఎంపీటీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి వార్డు సభ్యులు ప్రతాపరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ బాషా డాక్టర్ వెంకన్నకాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఉపేందర్ గౌడ్ సోమిరెడ్డి యాకయ్య ప్రభాకర్ బాబా ర్యాలీ సురేష్ గౌడ్ చిర్ర మధు ఎంకన్న రాములు ఏకన్నా సింహాద్రి మధు సందీప్ నవీన్ రెడ్డి మధుకర్ రెడ్డి యాకయ్య ప్రశాంత్ భాష నరేష్ రెడ్డి, పులి సోమయ్య లింగన్న మహేష్ మధు యాదవ్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

● ముంతాజ్ ఫంక్షన్ హాల్ ఆవరణంలో ఘనంగా ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో చిన్నారులకు.సర్టిఫికెట్స్ ప్రదానం చేసిన ఫిలిం సెన్సార్ బోర్డు.మెంబర్ శ్రీ టీ.వీ.రంగయ్య,శ్రీ సింగారం శ్రీనివాస్






**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్08:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చిన్నారులకు ముంతాజ్ ఫంక్షన్ హాల్ లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ను ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది.ప్రిన్సిపాల్ తమ పాఠశాల సాధించిన విజయాలను ఘనతను తెలియజేయగా ఈ విద్యా సంవత్సరం తమ తరగతులను పూర్తి.చేసుకుని పైతరగతులకు వెళుతున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే పేరుతో చిన్నారులకు సర్టిఫికెట్ ప్రదానం చేసి వారికి ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగ్ టీ.వీ.రంగయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో ముందు ముందు బాగా చదివి గొప్ప వారు కావాలనే స్ఫూర్తిని ఇస్తాయని విద్యతో పాటు సమాంతరంగా క్రమ శిక్షణ సంస్కారం ,దేశభక్తి లాంటి జాతీయ భావాలు మానవీయ విలువలను కూడా చిన్నారులకు అలవాటు చేయాల్సిన అవ సరముందని అందుకు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు చొరవ చూపాలని అప్పుడే వారింజీవితం లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఉత్తమ పౌరులుగా రూపొందుతారని చెలియజేశారు.ఈ సందర్భంగా యూ కేజీ నుంచి ఒకటవ తరగతికి ఐదవ తరగతి నుంచి 6 వ తరగతి వచ్చే చిన్నారులకు సర్టిఫికెట్స్ ,ప్రశంసా పత్రాలను అందించారు.వారితో పాటు హాజిపల్లి మాజీ సర్పంచ్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ సింగారం శ్రీనివాస్ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ శివ, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈదుడుగాలులతో కుప్ప కూలిన బర్ల షెడ్డు

● ఆవేదన వ్యక్తం చేస్తున్న మాలోతు ధాలిసింగ్



**తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అకాల ఈదుడు గాలులు వచ్చినటువంటి బలమైన ఈదురుగాలుల తోటి అజ్మీర మంగ్య తండా గ్రామపంచాయతీ మామిడి తోట తండాలో రైతు మాలోతు దలి- సింగ్ మరియు అతని కుమారుడు మాలోతు. వెంకన్నది బర్ల షెడ్డు కూలిపోవడం జరిగింది. గత నెల బర్ల ఫామ్ పెట్టుకొనుటకు బర్ల షెడ్డు వేసినారు. 20 లక్షల రూపాయల ఖర్చుతో బర్ల షెడ్డు వేయడం జరిగింది . కానీ సోమవారం సాయంత్రం వచ్చినటువంటి బలమైన ఈదురుగాడుపులతోటి బర్ల షెడ్డు కూలిపోవడం జరిగింది. అంచనా దీని వ్యయం 15 లక్షల రూపాయలు వృధా అవ్వడం జరిగింది. వెంటనే స్థానిక మండల ఎమ్మార్వో కి కి తెలుపగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినారు. ఎమ్మార్వో కలెక్టర్ కి ఫైల్ పెడతానని చెప్పి మనోధైర్యం చెప్పడం జరిగింది.



# బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్..



**తొలి అక్షరం/చెన్నారావుపేట ఏప్రిల్ 08:** బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు..నిన్న రాత్రి వీచిన ఈదురుగాలులకు మండల కేంద్రానికి చెందిన టేకుల గంగమ్మ ఇంటి పైన చెట్లు పడగ ఆమె ఇల్లు పూర్తిగా దెబ్బతినడం వలన గంగమ్మ నిరాశ్రయులయ్యారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు స్థానిక కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తాల్లపెల్లి నర్సయ్య గౌడ్ ఆమె ఇంటి వద్దకు చేరుకొని పరామర్శించారు.అనంతరం ఆయన ఎమ్మార్వో విద్యుత్ ఏఈ గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు వివరించారు.. అధికారులు సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాన్నీ ఆదుకుంటామని అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో చేవ వెంకన్న టేకుల కుమారస్వామి బొమ్మకంటి నర్సయ్య సాంబాయ్య మాదాసి ప్రవీణ్ జంగిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 24న ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫలితాలను విడుదల..!!

**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 8:** తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలకు ప్రభుత్వం కీలక తేదీని ఖరారు చేసింది. రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ప్రకారం, ఈ నెల 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఫస్టియర్), ద్వితీయ సంవత్సరం (సెకండియర్) ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించగా, మొత్తం 9,80,978 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇప్పటికే మూల్యాంకన ప్రక్రియ ఏప్రిల్ 10వ తేదీ నాటికి పూర్తయింది. ప్రస్తుతం మార్కుల నమోదుతో పాటు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా కసరత్తు కొనసాగుతోంది. కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో, అధికారులు ఫలితాల ప్రకటనకు రెడీ అయ్యారు..

# పురుగు మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య

**తొలి అక్షరం/పాపన్నపేట ఏప్రిల్ 08:** పురుగు మందు సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధి లక్ష్మీ నగర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ముప్వ సుబ్బారావు (64) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.గత ఐదేళ్ళ క్రితం ఇతని కుమారుడు మృతి చెందాడు.కాగా కొన్నిరోజులుగా తన భార్య వీరమని పక్షవాతంతో బాధపడుతుంది.తరచూ అదే విషయమై ఇంట్లో బాధ పడుతుండేవాడు. మనస్తాపం చెందిన అతను ఈ నెల 6న ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు.గ్రామ శివారులోని రేకుల షెడ్డు వద్ద పురుగు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. తిరిగి రాక పోయేసరికి కుటుంబీకులు బంధువుల ఇంటికి వెళ్లాడేమో అని వెతక లేదు.మంగళవారం అటుగా వెళ్లిన స్థానికు లు రేకుల షెడ్డు వద్ద సుబ్బారావు మృతదేహాన్ని గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి కొడుకు సాయిచంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# వాల్ రైటింగ్ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**తొలి అక్షరం/కోరుట్ల ఏప్రిల్ 8:** కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుం ట్ల సంజయ్ వినూత్నంగా చేశారు ఈ నెల 27న వరంగల్ లో నిర్వ హించనున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రో త్సవ సభను విజయవంతం చే యాలని ఎమ్మెల్యే సంజయ్ గోడ పై వాల్ రైటింగ్ రాశారు.పార్టీ ఆవిర్భా వ సభదినోత్సవం వేడుకలను పు రస్కరించుకొని పార్టీ అభిమాను లు,నాయకులు విజయవంతం చేయడానికి కృషి చేయాలని కాగా ఎమ్మెల్యే గోడ పై వాల్ రైటింగ్ చే యడం స్థానికంగా అందరిలో ఆసక్తి రేకెత్తించింది.ఇంకా ఇతర విద్యార్థి, యువజన సంఘాలకు చెందిన నా యకులు విద్యార్థి దశలో తాము రాసిన గోడ రాతలను గుర్తుచేసు కొని ఆనందంలో మునిగి తేలారు.

